295) కన్నడగౌళ

ప॥ అప్పటప్పటి వేళల నన్నియు వివేకించి। తప్పకుండా దైవమునే తలంచవోయి జీవుండా॥

చ॥ తక్కిన యాహారము తరువాతనే నిద్ర। వచ్చు సురతాంతమున వైరాగ్యము।
గచ్చుల కర్మాంతమున గానవచ్చు నలుపెల్ల। మెచ్చుల సత్యము కొనమించివుండు ధర్మము॥

చ॥ పసిడి వెచ్చించు నాడే పట్టును లోభములెల్ల। ముసలితనాన వచ్చు విసుగెల్లను।
వెస సంసారపువేళనె యాసలు పుట్టు। పొసంగి యిట్టె జ్ఞానమును పొంతనుండు సుఖము॥

చ॥ కోపముదీరిన మీదకూడ వచ్చుశాంతము। చేపట్టి భక్తిగలిగి చేరు మోక్షము।
యేప్రొద్దు శ్రీవేంకటేశు నెడయక శరణంటె। కాపాడి యతండె యిచ్చు ఘనబ్రహ్మానందము॥